18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 14 జనవరి 2025 | పేజీలు 8

## ఎమ్మెల్యే గురజాల ఇంట సంప్రదాయబద్ధంగా సంక్రాంతి సంబరాలు



వివరాలు 4లో







# రేపు ఎస్వీ గోశాలలో గోపూజ మహోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో జనవరి 15వ తేదీ కనుమ పండుగ సందర్భంగా గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం 6 గంటల నుండి వేణుగానం ప్రారంభమవుతుంది. 8 నుండి 9 గంటల వరకు తిరుమల వేంకటేశ్వర వేదపాఠశాల విద్యార్థులు వేద పారాయణం చేస్తారు. 8 నుండి 10.30 గంటల వరకు దాస సాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భజన, కోలాటాలు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిలో గోపూజ, వేణుగోపాలస్వామి హారతి, తులసి పూజ, గొబ్బెమ్మ వేడుక, గజపూజ, అశ్వపూజ, వృషభ పూజ నిర్వహించనున్నారు. 11.45 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీవేణుగోపాలస్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేస్తారు. గోపూజ మహోత్సవం రోజున గోవులకు బెల్లం, బియ్యం, గ్రాసం భక్తులు స్వయంగా తినిపించే అవకాశాన్ని టీటీడీ కల్పిస్తోంది. ఈ సదవకాశాన్ని భక్తులు సద్విని యోగం చేసుకుని గోమాత, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరడమైనది టీటీడీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా గోదాకల్యాణం

### ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పవిత్రమైన ధనుర్మాసం ముగింపు సందర్భంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో సోమవారం ఉదయం గోదా కల్యాణం వైభవంగా జరిగింది. ధనుర్మాసంలో టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గల 250 కేంద్రాల్లో నెల రోజుల పాటు ప్రముఖ పండితులతో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు. ముందుగా గోదాదేవి(ఆండాళ్), శ్రీరంగనాథస్వామివారి ఉత్సవర్లను వేదికపై కొలువుతీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టం నిర్వహించారు. వేద పారాయణదారుల వేద పఠనం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గాత్రసంగీతం నడుమ స్వామి, అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది. అన్నమాచార్య కళామందిరంలో ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో డిసెంబరు 16 నుంచి దాదాపు నెల రోజుల పాటు జరిగిన తిరుప్పావై ప్రవచనాలు సోమవారం ముగిశాయి. తిరుపతికి చెందిన ప్రముఖ పండితులు చక్రవర్తి రంగనాథన్ ఇక్కడ తిరుప్పావై ప్రవచనాలు వినిపించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎఫ్ఏసిఏఓ బాలాజి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పురుషోత్తం, ప్రోగ్రాం అసిస్టెంట్ కోకిల, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు






**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడు, బిజెపి నేత కోలా ఆనంద్, జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత చంద్రబాబు, కాంగ్రెస్ పార్టీనేత దామోదర్ రెడ్డిలు శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు సంక్రాంతి పండుగ సందర్భంగా ఆయురారోగ్యాలతో మీ పెద్దలు దీవెనలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు.

# షేక్ బాబాసాహెబ్ మృతికి జెడ్పీటీసీ నివాళులు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం బాషా మామ గారైన షేక్ బాబా



సాహెబ్ మృతికి జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి నివాళులర్పించారు. రొంపిచెర్ల మండలంలోని టీటీడీ కల్యాణ మండపం, మృతుడి స్వగృహం వద్ద ఆయన భౌతిక కాయాన్ని సందర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్సీపీ పార్టీ, మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం బాషా, ఎంపీటీసీ షిరాజున్నిసా, కరీముల్లా, బరకత్, బబ్లూ, మాబ్బాషా, ఉమాపతి రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చైతన్య రెడ్డి, యశ్వంత్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ దేశం నాయకులు దువ్వూరు మృతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దువ్వూరు కృష్ణారెడ్డి కొద్దిసేపటి క్రితం అకస్మికంగా మరణించారు.



ఆయన అకాల మరణం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. మండలపార్టీ అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ ఆయన మృతి చాలా బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కృష్ణారెడ్డి మృతి పట్ల పలువురు నాయకులు పార్టీలకు అతీతంగా సంతాపం తెలిపారు.

# దివ్యాంగ పెన్షన్ మంజూరు చర్యలకు కలెక్టర్‌ను ఆదేశించిన ముఖ్యమంత్రి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని నారావారిపల్లిలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి ఇంటి వద్దకు వస్తున్న సీఎం చంద్రబాబు వృద్ధదంపతులను చూసి చలించి పోయి వారికి పెన్షన్ అందించేందుకు భరోసా ఇస్తూ మరోసారి మానవత్వం చాటుకున్నారు. సిఎం వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎక్కడి నుండి వచ్చారు. సమస్య ఏంటని అడిగారు. తన పేరు బి.నాగరాజమ్మ (సుమారు 62సం.) భర్త సుబ్బ రామయ్య అని, భీమవరం గ్రామం చంద్రగిరి మండలం అని పక్షవాతంతో సుమారు 5 సంవత్సరాల నుండి బాధపడుతున్నానని, నడవలేక పోతున్నానని, దివ్యాంగ పెన్షన్ ఇవ్వాలని విన్నవించుకోగా వెంటనే దివ్యాంగ పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను ఆదేశించారు.

# ఏజిటిఎస్ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా కోదండరామయ్య



**పలమనేరు, మేజర్‌న్యూస్:** అఖిలగాండ్ల తెలికుల దేవతెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పలమనేరు పట్టణానికి చెందిన మునిసిపల్ కౌన్సిలర్ కె.కోదండరామయ్యను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు నియామక ఉత్తర్వులు జారీచేశారు. దశాబ్ద కాలం పైగా పలమనేరు నియోజవర్గంతో పాటు చిత్తూరు జిల్లా స్థాయిలో కోదండరామయ్య గాండ్ల కులస్తుల ఐక్యత అభివృద్ధి కోసం సంక్షేమ కార్యక్రమాలు విరివిగా చేపడుతున్నారు. ఈ విషయాలను గుర్తించిన రాష్ట్ర గాండ్ల తెలికుల దేవతెలికుల సంక్షేమ సంఘం కోదండరామయ్యకు రాష్ట్ర ప్రచార కార్యదర్శి భాద్యతలు అప్పగించింది. ఈ నేపథ్యంలో అఖిల గాండ్ల తెలికుల దేవతెలికుల చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూపేష్ గోపినాథ్ ఆయనను సోమవారం ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గాండ్ల తెలికుల సంఘం ప్రతినిధులు కాణిపాకం ఏకాంబరం, నవీన్ తదితరులు కోదండరామయ్యకు శుభాకాంక్షలు అందించారు.

**ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం అభినందనలు...** రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా నియమితులైన కె.కోదండరామయ్యను అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా ప్రతినిధులు ఏ.ఆర్.కుమార్,మోహన్ చెట్టి, బాలసుబ్రమణ్యం, జగదీష్ కోదండరామయ్యను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

**గాండ్ల కులస్తులు అభివృద్ధికి కృషి...** నూతన ప్రచార కార్యదర్శి కోదండ రామయ్య మాట్లాడుతూ తమ కులస్తులయిన గాండ్ల తెలికుల దేవ తెలికుల అభివృద్ధికి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే తనపై నమ్మకముంచి పదవి అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకత్వాలకు ప్రత్యేక కృతజ్ఞతలు అందించారు.

# రాష్ట్ర బీసీ కులాల మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా హేమావతి

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర బీసీ కులాల మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా చిత్తూరు నగరానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఎన్.లక్ష్మీపతి సతీమణి ఎన్.హేమావతిని నియమిస్తూ జాతీయ బీసీ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు తాజాగా ఆర్.కృష్ణయ్య ఉత్తర్వులు జారీచేశారు. ఎన్.హేమావతి ఇదివరకే బీసీ కులాల ఐక్యత అభివృద్ధికోసం పోరాడారు. ప్రత్యేకించి బీసీ మహిళల ఆర్థికాభివృద్ధి సంక్షేమం కోసం శ్రమిస్తున్నందుకు ఆమెను గుర్తించి జాతీయ అధ్యక్షులు ఈ పదవి అప్పగించారు. కాగా ఎన్.హేమావతికి సముచిత స్థానమే లభించిందని బీసీ కులాలు, బీసీ సంక్షేమ సంఘాలు,ఆయా వర్గాలు నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. చిత్తూరు నగర గాండ్ల కుల ఆడపడుచు ఎన్.హేమావతికి రానున్న రోజులలో మరెన్నో పదవులు రావడానికి దైవ అనుగ్రహం మెండుగా వుండాలని ఆమె మరింత ముందుకు సాగుతూ వుండాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా గాండ్ల కులస్తులు, ఇతర కుల సంఘాలు, సంక్షేమ సంఘాలు ఆశిస్తున్నాయి. రాష్ట్రంలోని బీసీ కులాల మహిళల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి ఆమెకు కలియుగ వైకుంఠం ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు ఆమెకు సంపూర్ణ ఆరోగ్యం ఇస్తూ ఆమె కుటుంబ సభ్యులకూ అష్టైశ్వర్యాలు చేకూరాలని కోరుతున్నారు.

**సంక్రాంతి శుభాకాంక్షలు....** ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు,అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోదండ రామయ్య, పలమనేరు అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నాయకులు కేశవ్,శ్రీనాథ్ తదితరులు హేమావతిని కలసి కులస్తులు తరఫున అభినందనలు తెలిపారు.పదవికి వన్నెతేవాలని ఆశిస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు అందిస్తూ హేమావతి దంపతులను సోమవారం సత్కరించారు. హైమావతి మాట్లాడుతూ నాపై నమ్మకం వుంచి ఈ పదవి అప్పగించిన జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు అందించారు. అలాగే తోడ్పాటు అందించిన ఇతర జాతీయ బీసీ కులాల నాయకులకు కూడా కృతజ్ఞతలు తెలుపుతూ బీసీ కులాల సంక్షేమానికి అభివృద్ధికి తన వంతు పాటుపడతానన్నారు.



## ప్రతిభగల విద్యార్థులకు ఆర్థిక చేయూత

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బాలిరెడ్డిపాలెం గ్రామంలోని భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ప్రవాస భారతీయులు రామిరెడ్డి మధు కిరణ్ రెడ్డి ఆర్థిక సౌజన్యంతో మనపాటి సుమ, పనబాక శ్రీనాథ్ అనే ఇద్దరు విద్యార్థులకు రూ.6వేలు ఆర్థిక సాయాన్ని అనురూప్ రెడ్డి, డాక్టర్ సాయి కౌశిక్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దివి అనంత్ ఆచార్యులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మన పార్టీ సుమ 470కి 461మార్కులు సాధించినందుకు విద్యార్థిని ప్రతిభ గుర్తించి రూ.3వేలు నగదును ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామసేన సభ్యులు గురు ప్రసాద్, వంశీ, హరీష్ రెడ్డి, సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబులు పాల్గొన్నారు.



## భక్తులకు, ప్రజలకు సంక్రాంతి ఆనందం నింపాలి

**తిరుమల, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరి ఇళ్లలో ఆనందం నింపాలని టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామల రావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆకాంక్షించారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్య, ఐశ్వర్యం, ఆనందంతో విరాసిల్లాలని కోరారు.

## పల్లెల్లో సంక్రాంతి సంబరాలు

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో సంక్రాంతి పండుగ సంబరాలు అంబరాన్నంటాయి.



మండలంలో పలు గ్రామాలలో భోగి పండుగ సందర్భంగా ఉదయాన్నే భోగిమంటలతో పల్లెల్లో ప్రజలు సంక్రాంతి పండుగను మొదలుపెట్టారు. స్థానికంగా పలు గ్రామాల్లో చిన్నపాటి జల్లికట్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాడి రైతులు తమ గోవులను అలంకరించి జల్లికట్టులో వదలడం జరిగింది. గ్రామాల్లో జల్లికట్టు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జరుపుకోవాలని మండల పోలీస్ అధికారులు తెలిపారు. ఎవరైన కానీ నిబంధనలు పాటించని పక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు.

## తిరుమలలో మరో అపశృతి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల లడ్డు కౌంటర్లో అగ్ని ప్రమాదం.నిత్యం భక్తులతో కిటకిటలాడే లడ్డు ప్రసాదాలను అందచేసే ప్రాంతంలో ఈ ఘటన జరగడంతో భక్తులు భయబ్రాంతులకు గురై పరుగులు తీశారు. 47 వ నెంబరు కౌంటర్లో ఈ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.కంప్యూటర్ సిస్టంకు సంబంధించిన యుపిఎస్ లో షార్ట్ సర్క్యూట్ రావడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు.

## హెూమియోపతి వైద్యురాలిగా ఉమారాణి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు ప్రభుత్వ హెూమియోపతి వైద్యురాలిగా పట్టణానికే చెందిన డా.ఉమారాణి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. పలమనేరు ప్రముఖ న్యాయవాది మోహన్ రామిరెడ్డి కోడలు అయిన ఆమె 2023 ఏప్రిల్‌లో ప్రభుత్వం నిర్వహించిన ఏపీపీఎస్సీ ఎగ్జామ్స్‌లో ఉత్తీర్ణత సాధించింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొత్తం ముగ్గురు అభ్యర్థులు ఉత్తీర్ణ సాధించగా వారిలో ఉమారాణి మొదటి స్థానంలో రానించింది. ఇలా ఉండగా ఈ నెల 13న ఆమెను హెూమియోపతి వైద్యురాలిగా నియమిస్తూ ఆయుష్ కడప రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ నుంచి అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందాయి. గత కొన్నేళ్లుగా పలమనేరు హెూమియో పతి వైద్యశాలలో ఈ పోస్టు ఖాళీగా ఉండడంతో పలమనేరులో ఆమెకు పోస్ట్ కల్పించారు. దీంతో సోమవారం ఆమె స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ బాధ్యత ఉత్తర్వులను అందుకున్నారు. ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.



## హైకోర్టు లాయర్‌కు బాస్ సభ్యుల సన్మానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రముఖ హైకోర్టు లాయర్ గంగయ్య నాయుడును సోమవారం ఉదయం ఆయన స్వగృహం గబ్బిళ్ళకోటూరు గ్రామానికి వెళ్లి ఆయనను బాస్ గౌరవ అధ్యక్షులు సుధాకర్, బాస్ అధ్యక్షులు రూపేష్, బార్ అధ్యక్షులు లాయర్ లక్ష్మీపతి, మాజీ అధ్యక్షులు పీజేసీ.బాబులు ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి పండ్లు అందించి భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బ నాగయ్య, చెంచు రెడ్డి, దైవప్రసాద్, గాజుల చంద్ర, పూల చైతన్య మోహన్, హేమంత్, మంజునాథ్, కోటి, సుదర్శన్ బాలాజీ, పుష్పాల వెంకటేశ్వర్లు, ముని రాజా, గణేష్ కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.



# భక్తులకు మెరుగైన సేవలందించేందుకు సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నాం

### టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు



**తిరుమల మేజర్‌న్యూస్:** శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని టీటీడీ ఛైర్మన్ బీఆర్.నాయుడు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో సోమవారం టీటీడీ ఈఓ, టీటీడీ అదనపు ఈఓలతో కలసి టీటీడీ ఛైర్మన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్.నాయుడు మాట్లాడుతూ శ్రీవారి భక్తులకు పాదర్శకంగా సేవలు అందించేందుకు పాలక మండలిలో సమష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. పాలకమండలి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడంలో కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతుండవచ్చునేమో కాని, తొందరపడి అసత్యప్రచారం చేయవద్దని మీడియాను విజ్ఞప్తి చేశారు. తిరుమల విషయంలో ఒకటికి రెండు సార్లు పరిశీలించి, సంబంధిత వ్యక్తుల నుంచి వాస్తవ సమాచారాన్ని తెలుసుకుని వార్తలు రాయాలని సూచించారు. ఒకరిద్దరు మీడియా, సోషల్ మీడియాలో టీటీడీ ఛైర్మన్‌కు, ఈఓ శ్యామలరావుకు మనస్పర్ధలు ఉన్నాయంటూ వార్తలు రాయడం సరికాదన్నారు. వైకుంఠ ఏకాదశికి శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించామన్నారు. విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, శ్రీవారి దర్శనం, అన్న ప్రసాదాలు, లడ్డూప్రసాదాలలో మరింత నాణ్యతగా అందించామన్నారు. తిరుపతిలో తోపులాట సంఘటన జరగడం సీఎం నారా చంద్రబాబు నాయుడు, తమను, దేశాన్ని, ప్రపంచాన్ని భాధించిందన్నారు. ఈ సంఘటనలో మృతి చెందిన కుటుంబాలకు, తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 31మందికి పరిహారం అందించామని, మరో 20మందికి రెండు మూడు రోజుల్లో పరిహారం అందిస్తామన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయవద్దని ఈఓ శ్యామల రావు తెలిపారు. కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా చేస్తున్న అసత్యవార్తలను నమ్మవద్దని సూచించారు. టీటీడీలో పాలక మండలిలో చర్చించి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం తమ బాధ్యతన్నారు. టీటీడీ ఛైర్మన్, ఈఓ మధ్య ఎలాంటి మనస్పర్ధలు లేవు, సమన్వయ లోపం అసలు లేదన్నారు. టీటీడీ ఛైర్మన్‌ను నేను ఏకవచంతో మాట్లాడినట్లు వచ్చిన వార్తలు నిజం కాదన్నారు. సాధారణ భక్తులకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన సూచన మేరకు అమలు చేస్తున్నామన్నారు. గత 6 నెలల కాలంలో భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు, నెయ్యి సేకరణ, వసతి తదితర సేవలు అందిస్తున్నామన్నారు. టీటీడీలో విజన్ డాక్యుమెంట్ ప్రకారం మాస్టర్ ప్లాన్‌ను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు అందిస్తున్నాము అని టిటిడి అడిషనల్ ఈఓ వెంకయ్యచౌదరి తెలిపారు. తిరుమలలో ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు అందించేందుకు గత ఆరు నెలలుగా అనేక సంస్కరణలు తీసుకువస్తున్నామని అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్ చేయించి అర్హులైన దాతలకు సేవలు అందేలా, మధ్యవర్తులను పూర్తిగా నిషేధించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాబోవు రోజులలో వసతి గదులు కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తుల వాట్సాప్‌కే పూర్తి సమాచారం, రిజిస్ట్రేషన్ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల భక్తులు ఎక్కువ సేపు వేచియుండకుండా శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామన్నారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనాన్ని అన్ని తరగతుల వారికి భేషుగ్గా ఏర్పాటు చేశామన్నారు.

## పౌర్ణమి సందర్భంగా అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తేరు వీధి బస్ షెల్టర్ లో పౌర్ణమి సందర్భంగా జెడ్పీహెచ్ బాయ్స్ హైస్కూల్ 1994 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్ర బృందం అన్నదానం చేశారు. బోగి పండుగ, పరమ పవిత్రమైన రోజు ఆరుద్ర నక్షత్రం, పౌర్ణమి, సోమవారం ఇలా అన్ని కలసి రావడం చాలా విశేషాన్ని సంతరించుకున్నది. అన్న సమారాధన కార్యక్రమంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని మిత్ర బృందం తెలియజేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి నైవేద్యం హారతి సమర్పించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సుమారు ఈ అన్నదాన కార్యక్రమంలో 300మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రతి పౌర్ణమికి జడ్పీహెచ్ఎస్ 1994 టెన్త్ బ్యాచ్ ఆత్మీయ మిత్రులందరి సహాయ సహకారాలతో దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు. మహత్కర పుణ్యకార్యంగా భావించి ఎస్ఎస్సి 1994 మిత్ర బృందం అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.



## వైఎస్ఆర్సిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా విజయబాబు

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్య నిర్వాక కార్యదర్శి కొత్తపల్లి మాజీ సర్పంచ్ మాజీ పుత్తూరు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు బసివిరెడ్డిపల్లికి చెందిన విజయబాబును నియమించినట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయబాబు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు కార్యనిర్వాక కార్యదర్శిగా ఇచ్చిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని, జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లాలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తా అని గ్రామస్థాయిలో కార్యకర్తలను ఉత్తేజపరిచి పార్టీ విజయానికి పునాదులు వేస్తామన్నారు. తనకు పదవి కేటాయించిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి, చిత్తూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ విజయానంద రెడ్డి, జీడి నెల్లూరు ఇంచార్జ్ కృపాలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు.



# పల్లెల్లో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో సంక్రాంతి పండుగ హటహాసంగా ప్రారంభమైంది, ఆదివారం రాత్రి భోగి మంటలు వేసుకొని కునుల పండుగ సాగింది, రైతులు గ్రామాల్లోని భోగి పండుగ సందర్భంగా పాడి ఆవులను పూజ చేసి సాంప్రదాయపద్ధంగా పొంగళ్ళు చేసి గ్రామ దేవతకు నైవేద్యం సమర్పించారు. ఇందులో భాగంగా యువకులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామాల్లో కొలువురు మాట్లాడుతూ పుష్కలంగా పంటలు పండుతాయని ప్రతి రైతు పండించిన పంట మంచి దిగుబడులు రావాలని భగవంతుని ప్రార్థించారు. ప్రతి సంవత్సరం దేవుని అనుగ్రహంతో వర్షాలు పడుతూ రైతులకు నష్టం కలగకుండా చూడాలని వారి దేవుని ప్రార్థించారు. సోమవారం తెల్లవారుజామున వారి వారి ఇల్లు ముందర భోగి మంటలు వేశారు. ఇంటి ముందర పలు రకాల రంగవల్లులు తీర్చిదిద్ది పండుగ శోభ తెచ్చారు. కొత్త వస్త్రాలు ధరించి పిండి వంటలతో పండుగను జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా భోగిపండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్, డాక్టర్ వి.ఎం థామస్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, జనసేన నియోజకవర్గ బాధ్యతలు యుగంధర్, బిజెపి నాయకులు యువ రాజు రామిశెట్టి రాజశేఖర్ ఎంపీపీ లతాబాలాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# ఎమ్మెల్యే గురజాల ఇంట సంప్రదాయబద్ధంగా సంక్రాంతి సంబరాలు



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్వగృహంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగను ఉత్సాహంగా జరుపుకొన్నారు. పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటి లోగిళ్ళన్నీ రంగురంగుల రంగవల్లులతో నిండిపోయాయి. గాలిపటాలు, పుష్పాలంకరణలు, పచ్చ తోరణాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సోమవారం ఉదయమే ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా భోగి మంటలను వేశారు. భోగి చుట్టూ భోగి పాటలు పాడుతూ పండుగను ఆస్వాదించారు. అనంతరం సంక్రాంతి సంబరాలను గుర్తు చేస్తూ గంగిరెద్దుకు ధాన్యం తినిపించారు. సరదాగా కోళ్లను బరిలోకి దింపారు. ఈ సందర్భంగా మహిళలు గొబ్బియాలో గొబ్బియాల్లో.. అంటూ సంక్రాంతి పాటలు పాడుతూ నృత్యం చేశారు. కొత్త కుండలో పొంగళ్లు పెట్టి దేవుడికి నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు, రైతులు, యువత, మహిళలు సంక్రాంతి పండగను సంతోషంగా జరుపుకోవాలని.. అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. కొత్త సంవత్సరంలో నియోజకవర్గంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.





# ఢిల్లీలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రసాదాలు

**- ఆలయ ఈఓ బాపిరెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సంక్రాంతి సంద ర్భంగా 13.14 తేదీలు రెండు రోజులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ కమిషనర్ దేవాదాయశాఖ న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ భవన్ లో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్టాల్ ఏర్పాటు చేయడమైనది అని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం క్యాలెండర్స్, ల్యామినేషన్ ఫొటోస్, లడ్డు, వడ. ప్రసాదం విక్రయములు భక్తులకు అందుబాటులో వుంచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం పర్యవేక్షకులు విజయసారథి ఆధ్వర్యంలో ఐదుగురు సిబ్బందిని ఢిల్లీకి పంపడం జరిగిందని తెలిపారు.



# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శాస్త్రోక్తంగా ఆరుద్రాభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానంలో స్వామి మూలమూర్తి వద్ద ఉద్దిపిండితో పరమ శివుని ప్రతిమను చేసి ప్రాణ ప్రతిష్ట చేసి పూజలు చేశారు. అనంతరం వేడి నీళ్లతో అభిషేకంనిర్వహించారు. ఆ తర్వాత నటరాజ స్వామి వారికి కూడా అభిషేకాలు చేసి, దూప, దీప, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం నటరాజ స్వామి గ్రామోత్సవంకు తరలిరాగ ,భక్తులు అడుగడుగునాగ స్వామిని దర్శించుకుంటూ, కర్పూర హారతులు నీరాజనాలు పడుతూ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు మారుతి శర్మ స్వామి మాట్లాడుతూ.. నేడు స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మూల విరాట్. నటరాజ స్వామికి అభిషేకాలు శాస్త్రక్తంగా నిర్వహిస్తారని తెలిపారు. నేడు దక్షిణాయణం ముగియడంతో ఉత్తరాయణం ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం, స్వామికి



ప్రీతికరమైన సోమవారం, నేడు భోగి పండుగ చాలా అరుదుగా వచ్చే విశేషమైన రోజు నేడానీ ,సుమారు 80 ఏళ్ల తర్వాత నేడు ఇలాంటి పర్వదినం వచ్చిందని, ఈ పర్వదినం ఆరుద్రనక్షత్రం స్వామి జన్మనక్షత్రం స్వామి పుట్టినరోజు కావడంతో మహాశివరాత్రి నాడు లింగోద్భావాన్ని భక్తులు ఏవిధంగా దర్శించుకుని పునీతులు అవుతారో, అదేవిధంగా నేడు స్వామివారి గర్భాలయంలో మినుములు బియ్యంతో చేసిన పిండితో ఉద్దిపిండితో పరమ శివుని లింగాకుర్తి చేసి, ఆ లింగాకుర్తికి ప్రాణ ప్రతిష్ట చేసి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు, గర్భాలయంలో ఉన్న స్వామివారిలింగానికి వేడి నీటితో అభిషేకాది పూజలు నిర్వహిస్తారని , అనంతరం ఆలయంలో ఉన్న నటరాజ స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి. స్వామివారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి, భక్తుల దర్శనార్థం కొలువు తీరుస్తారని, భక్తులు అటు వాయులింగేశ్వరుని, నటరాజు స్వామిని దర్శించుకుంటే సర్వంశుభాలు చేకూరుతాయని తెలియజేశారు.





# బోయకొండలో ఘనంగా చండీహోమం

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా చండీ హోమం నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏకాంబరం ఆధ్వర్యంలో జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు చండీహోమం మహిమను వివరిస్తూ చండీహోమం కేవలం ఒక వర్ణం కో ఒక వర్గం కో మాత్రమే కాదు.. అన్ని వర్ణాల వారికి సంబంధించినది. లక్ష్మీ, సరస్వతీ, కాళికాదేవి.. ఈ ముగ్గురు శక్తుల కలయికతో ఏర్పడినదే మహాచండీ.. ఈమె హోమం చేయడంవల్ల సమస్త బాధలు తొలగిపోయి. వ్యాపారాలు వృద్ధి చెందుతాయి, శత్రువులు నశిస్తారని, పరప్రయోగాలతో బాధపడేవారు, తరచుగా కుటుంబంలో మరణాలు సంభవిస్తున్నవారు, అకారణంగా కోర్టు కేసులలో ఇరుక్కుంటున్నవారు, ఇంకేమైనా ఇతరత్రా సమస్యలతో బాధపడేవారు చండీహోమాన్ని చేయించుకోవడం వల్ల చండీమాత అనుగ్రహంతో త్వరితగతిని, వాటి నుండి బయటపడతారని.లోక రక్షకులైన అమ్మవారి స్వరూపాల్లో చండీ ఒకటి. లోక కల్యాణం కోసం, విశేష కార్యసిద్ధి కోసం, సకల చరాచర జగత్తు సృష్టికి, స్థితికి, లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోందని. ఆదితత్వాన్ని నేత్రమూర్తిగా భావించి చేసే ప్రకృతి ఉపాసనే శ్రీవిద్య. అది లలితా పారాయణం, చండీ పారాయణం ..అని రెండు రకాలు. బ్రహ్మాండ పురాణం, దేవీ భాగవతం, లలితాదేవి మహిమలను చెబితే, మార్కండేయ పురాణం చండీ మహత్యాన్ని వివరిస్తుందని అర్చకులు భక్తులకు తెలియజేశారు.

# శ్రీవారి ఆలయం ముందు భోగి మంటలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమలలో సంక్రాంతి సంబరాలు మొదలైయ్యాయి.నేడు భోగి పండుగ సందర్భంగా శ్రీవారి ఆలయం ముందు సంప్రదాయబద్ధంగా భోగి మంటలు వెలిగించారు. వేకువజామున ఆలయం ముందు అర్చకులు, సిబ్బంది భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. ధక్షణాయనం నుండి ఉత్తరాయణం మరిన తర్వాత మొదటిగా వచ్చే పండుగ భోగి, సంక్రాంతి, కనుమ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ధనుర్మాస కైంకర్యాలు నిర్వహించారు.




# రంకేసిన కోడెగిత్తలు... బేజారుపడ్డ యువకులు

**- పలకలు చేజిక్కించుకునేందుకు పోటీ పడ్డ యువత**
**- పశువుల పండుగలో ఎద్దులదే పైచేయ్**
**- అనుప్పల్లిలో ఘనంగా పశువుల పండుగ**

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుప్పల్లి పంచాయతీ అనుప్పల్లి గ్రామంలో గ్రామస్తులు ఐక్యమత్యంతో సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి పండుగ రోజున అనుప్పల్లి గ్రామంలో పశువుల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు, యువకులు, పెద్దలు సుమారు వారం రోజులపాటు గ్రామంలో పశువులు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో నిమగ్నమయ్యారు. ఉదయం చుట్టుపక్క గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఎద్దుల యజమానులు ఎద్దులను పట్టుకొని అనుప్పల్లి గ్రామానికి చేరారు. అధిక సంఖ్యలో పశువులు రావడంతో గ్రామంలో సందడి నెలకొంది. మధ్యాహ్నం12 గంటల సమయంలో గ్రామస్తులు గ్రామ నడివీధిలో అల్లిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ పండుగలు ఎద్దులు దుమ్ము రేపుతూ యువకుల మధ్యలో వెళుతుంటే యువకులు కాలు దువ్వి ఎలాగైనా పశువులను పట్టేందుకు ప్రయత్నించిన యువకులు విఫలమైయ్యారు. ఈ పండుగలో ఎద్దులకు యువకులుకు మధ్య పోటాపోటీగా జరిగింది. మిద్దెలపైన, చెట్లు పైన, ప్రహరీ గోడల పైన, పొలాల వెంట ఎక్కడ చూసినా ప్రజలతో అనుప్పల్లి గ్రామం జనంతో నిండిపోయింది. ఈ పండుగలో ఎవరికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్తులు, యువకులు గట్టి ఏర్పాట్లు చేశారు. సుధీర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పండుగను విజయవంతం చేశారు. పశువుల పండు గలో ఎలాంటి అవాంచ నీయ సంఘట నలు జరగకుండా చూసిన గ్రామస్తులకు యువకులు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసినట్లు గ్రామస్తులు చెప్పారు.





# సకల శుభాలనిచ్చే క్రాంతి 'సంక్రాంతి'

దక్షిణ భారత ముఖ్యమైన పండుగ సంక్రాంతి. ఈ పండుగ కేవలం మూడు రోజుల పండుగ అనుకుంటారు. నిజానికి ఇది నాలుగుపాటు చేసుకునే పండుగ. ఈ పండుగలో చాలా చోట్ల ఇంద్రుడిని, సూర్యభగవానుడిని పూజిస్తారు. వీరి వల్లే పంటలు పండుతాయని భావిస్తారు. అందుకే పాలు పొంగించి, కొత్త బియ్యంతో పాయసం వండి సూర్యుడికి సమర్పిస్తారు. తమిళనాడులో ఈ పండుగను నాలుగు రోజుల పాటూ నిర్వహిస్తారు.

**మొదటి రోజు: భోగీ పొంగల్**

ఈ సంవత్సరం జనవరి 13 న భోగి వచ్చింది. దీన్ని భోగి పొంగల్ అంటారు. ఇది సంక్రాంతి వేడుకల ప్రారంభాన్ని సూచిస్తుంది. తమ వ్యవసాయ భూమిని సారవంతం చేసేందుకు కృతజ్ఞతగా మొదటి రోజు వర్షాధిపతి ఇంద్రుడిని పూజిస్తారు. పంజాబ్ లో లోహ్రీ పండుగ మాదిరిగానే, ఈ రోజు కార్యక్రమాలు భోగి మంటల చుట్టూ కేంద్రీకృతమై ఉంటాయి. ఈ రోజున ప్రజలు సూర్యభగవానుడితో పాటు పంటలు పండించడానికి ఉపయోగించే వ్యవసాయ పనిముట్లను పూజిస్తారు.

**రెండవ రోజు: సూర్య పొంగల్**

ఇక రెండో రోజు సూర్య పొంగల్‌గా పండుగ చేసుకుంటారు. ఈ వేడుకల్లో ఇదే ప్రధానమైన రోజు. దీన్నే మిగతా చోట్ల సంక్రాంతిని నిర్వహించు కుంటారు. తాజా పాలను మరిగించి పొంగేలా చేస్తారు. తీపి వంటకం పాయసం వండుతారు. చెరకు, కొబ్బరి, అరటి వంటి ఇతర వస్తువులను కూడా సూర్యభగవానుడికి సమర్పిస్తారు.

**మూడో రోజు: మట్టు పొంగల్**

గోవుల ఆరాధనకు అంకితమైనది మూడో రోజు. దీన్ని మట్టుపొంగల్ అని పిలుస్తారు. ఆవులు, ఎద్దులు వంటి పశువులను ఈ రోజున పూజిస్తారు. పశువులు రైతులకు ఎంతో సాయం చేస్తాయి. పశువులకు టీ స్నానం చేయించి వాటిని అందంగా అలంకరిస్తారు. వాటి కొమ్ములకు రంగులు వేసి పూలదండలతో అలంకరిస్తారు.

**నాలుగో రోజు: కానుం పొంగల్**

ఇక నాలుగో రోజు పండుగలో చివరి రోజు. దీన్ని కానుమ్ పొంగల్ అని పిలుస్తారు. ఈ రోజున, ప్రజలు సూర్య భగవానుడిని ఆరాధిస్తారు. జీవితంలో మాధుర్యానికి, ఆనందానికి ప్రతీకగా చెరకును దేవతలకు నైవేద్యంగా పెడతారు. ఈ రోజు చాలా వేడుకగా బంధుమిత్రులను కలుస్తారు. కలిసి ఆడిపాడతారు. ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే భోగీ, సంక్రాంతి, కనుమ పండుగలను నిర్వహించుకుంటారు. నాలుగో రోజు ముక్కనుమ అంటారు. కానీ దీన్ని పెద్ద పట్టించుకోరు. మొదటి మూడు రోజులకే ఎక్కువ ప్రాధాన్యత ఉంది. సంక్రాంతి రోజు ఎలాంటి మాంసాహారాన్ని ముట్టుకోరు. కానీ కనుమ రోజు పూర్తిగా మాంసాహారాన్నే తినేందుకు ఇష్టపడతారు. మన రాష్ట్రంలో గోదావరి జిల్లాల్లో ఎంతో వేడుకగా సంక్రాంతి పండుగ జరుగుతుంది. ఎంతో మంది పర్యాటకులు అక్కడ జరిగే కోడిపందేలు చూసేందుకు తరలి వెళతారు. తమిళనాడులో కూడా జల్లి కట్టు జరిగేది సంక్రాంతికే. భారతదేశంలో ఏ పండుగ వచ్చినా ఆరోజు మాత్రమే వేడుకలు, సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. కానీ ఒక్క మకర సంక్రాంతి పండుగకు మాత్రమే కనీసం వారం రోజుల ముందు నుంచే సందడి మొదలవుతుంది. ఈ నేపథ్యంలో ప్రతి ఏడాది జనవరి మాసంలో మకర సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా జరుపుకుంటారు. సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి సంచారం చేసే సమయాన్ని 'సంక్రాంతి' అని అంటారు. అదే సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని మకర సంక్రాంతి అంటారు. ఈ సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు తెలుగు రాష్ట్రాల్లోని పలెటూళ్లన్నీ కమ్మని పిండి వంటకాలతో అందమైన రంగవల్లులతో, యువత కేరింతలతో హరిదాసు కీర్తనలతో.. భోగి మంటలతో.. కోడి పందేలతో.. ఎడ్ల పందేలతో.. గాల్లో ఎగిరే పతంగులతో పలెటూళ్లన్నీ కళకళలాడతాయి. ఈ మకర సంక్రాంతి పండుగను కొన్ని రాష్ట్రాల్లో పొంగల్ అని.. మరికొన్ని రాష్ట్రాల్లో లోహ్రీ అని రకరకాల పేర్లతో.. విభిన్నమైన సంప్రదాయాలు, ఆచారాలతో జరుపుకుంటారు. మన తెలుగు రాష్ట్రాల్లో మొదటి రోజు భోగి పండుగను జరుపుకుంటారు. ఈ పర్వదినాన భోగి మంటల్లో గోవు పిడకల దండ వేయడంతో పండుగ ప్రారంభమవుతుంది. ఇదేరోజున చిన్నారులకు భోగి పళ్లు పోస్తారు. రెండో రోజు మకర సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. ఈ రోజునే సూర్యుడు దక్షిణాయానం పూర్తి చేసుకుని ఉత్తరాయనం లోనికి ప్రవేశిస్తాడు. పుణ్యకాలం కూడా ఈరోజే ప్రారంభిస్తాడు. దీంతో మకర సంక్రాంతి ప్రారంభమవుతుంది. ఈరోజు పూర్వీకుల ఆత్మ శాంతి కోసం తమ సామర్థ్యం మేరకు దానధర్మాలు చేస్తారు. మూడో రోజున కనుమ పండుగ. ఈరోజున పశువులను అందంగా అలంకరించి పూజిస్తారు. ఇక చివరి రోజైన నాలుగో రోజు ముక్కనుమ పండుగను జరుపుకుంటారు. ఈరోజున కొత్తగా పెళ్లి చేసుకున్న అమ్మాయిలు తమ సౌభాగ్యం కోసం బొమ్మల నోము, సావిత్రి గౌరీ వ్రతం చేస్తారు. కర్నాటకలో అయితే 'ఎలు బిరోదు' అనే పేరిట మకర సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. తమిళనాడు రాష్ట్రంలో మకర సంక్రాంతిని పొంగల్ పండుగ పేరిట జరుపుకుంటారు. ఆ రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు ఈ పండుగ వేడుకలను నిర్వహిస్తారు. అలాగే బియ్యంతో తయారు చేసిన వంటకాలను వండుతారు. సంక్రాంతి సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో 'జల్లి కట్టు' పందేలను నిర్వహిస్తారు. కేరళలో మకరవిళక్కుగా జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున శబరిమల అయ్యప్ప దేవాలయానికి వెళ్లి మకరజ్యోతి దర్శనం చేసుకుంటారు. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రంలోని కొన్ని నగరాల్లో మకర సంక్రాంతిని ఖిచిడీ అని పిలుస్తారు. మకర సంక్రాంతి పండుగ సమయంలో ఉద్ది పప్పు, బియ్యంతో చేసిన ఖిచిడీని తయారు చేస్తారు. ఇలా చేయడం వల్ల శుభ ఫలితాలు వస్తాయని నమ్ముతారు. సంక్రాంతి సందర్భంగా నువ్వుల లడ్డూలు, వేరుశనగలు, బెల్లంతో వంటకాలను తయారు చేస్తారు. అయితే ఈసారి మకర సంక్రాంతి వేళ ఈ ప్రాంతంలో 144 ఏళ్ల తర్వాత వచ్చే మహాకుంభమేళా కూడా ప్రారంభమైంది. దీంతో ఈ సంక్రాంతి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు కోట్ల సంఖ్యలో భక్తులు, వేలాది సంఖ్యలో అఘోరాలు, నాగ సాధువులు తరలివచ్చారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో మకర సంక్రాంతి పండుగను ఉత్తరాయణ (పతంగుల పండుగ) అంటారు. ఈ పండుగ సమయంలో ఈ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పతంగులను ఎగురవేస్తారు. ఈ గాలిపటాల పండుగను రెండు రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. మకర సంక్రాంతి పండుగను పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో లోహ్రీ అని కూడా అంటారు. ఈ పండుగను మకర సంక్రాంతికి ఒకరోజు ముందు జరుపుకుంటారు. మకర సంక్రాంతిని మాఘి అని కూడా పిలుస్తారు. అస్సాంలో బిహూ పేరిట ఈ పండుగను మూడుసార్లు జరుపుకుంటారు. చలికాలంలో పుష్య సంక్రాంతి, రెండోది విషువత్తు సంక్రాంతి, మూడోది కార్తీక మాసంలో భోగాలి బిహూ జరుపుకుంటారు.



**- వెదురుకుప్పం, మేజర్‌న్యూస్**



## వైభవంగా గొబ్బెమ్మ గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు ఉదయం గొబ్బెమ్మ ఉత్సవ విగ్రహాన్ని పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలతో శోభాయమంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ ఓం నమశ్శివాయ నామస్మరణ మధ్య గొబ్బెమ్మ ఆలయ ప్రాకార ఉత్సవం వైభవంగా నిర్వహించారు.

## శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా భోగి తేరు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో సోమవారం భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం 5.30 నుంచి 6.30 గంటల వరకు భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పించారు. సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల వరకు శ్రీ ఆండాళ్ అమ్మవారు, శ్రీకృష్ణస్వామి వారిని భోగి తేరుపై కొలువుదీర్చి ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈఓ ముని కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ రావు, ఇతర అధికార ప్రముఖులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# తడ స్మార్ట్ సిటీ హొటల్లో అగ్ని ప్రమాదం

- భారీగా ఎగిసిపడుతున్న మంటలు
- భయాందోళనలో చుట్టుపక్కల ప్రజలు
- హొటల్లో వున్న నలుగురు వ్యక్తులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చిన ఫైర్ సిబ్బంది
- నలుగురిలో ఇద్దరు కొరియా దేశానికి చెందిన భార్యాభర్తలు
- షార్ట్ సర్క్యూట్ కావడంతో ప్రమాదం జరిగిందని హొటల్ యాజమాని వెల్లడి
- పండగ పూట ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది



**తడ, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని బోడి లింగాలపాడు గ్రామం వద్ద ఓబుల్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న తడ స్మార్ట్ సిటీ హొటల్లో సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్‌తో జరిగిందని హొటల్ యాజమాని మరియు స్థానికులు, ఫైర్ సిబ్బంది వెల్లడించారు. అయితే ఈ హొటల్లో ఉన్న నలుగురు వ్యక్తులలో ఇద్దరు విదేశీయులు ఉండడంతో వారు భయాందోళనకు గురయ్యారు స్థానికులు తడ ఎస్సై కే కొండపనాయుడుకు, అగ్నిమాపక శాఖ సిబ్బందికి తెలియపరచడంతో విషయం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది హుటాహుటిన రెండు వాహనాల్లో అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. వీరితోపాటు తడ ఎస్సై కే కొండప్ప నాయుడు తన సిబ్బందితో హుటా హుటీనా అక్కడకు చేరుకొని ఫైర్ సిబ్బందితో కూడా కలిసి మంటలను అదుపు చేశారు. అయినప్పటికీ మంటలు అదుపు కాకపోవడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. హొటల్ లోపల ఉన్న నలుగురు వ్యక్తులను అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా వారిని బయటికి తీసుకొచ్చారు. ఈ నలుగురులో ఇద్దరు కొరియా దేశానికి చెందిన భార్యాభర్తలు ఉన్నారు. పండగ పూట ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రభుత్వ అధికారులందరూ ఊపిరి పీల్చుకున్నారు ఈ ఘటన షార్ట్ సర్క్యూట్ వల్లే జరిగిందని, ఈ హొటల్లో ఫర్నీచర్ లు ఇతర సమగ్రి కాలిపోవడంతో సుమారు మూడు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## గోదా దేవి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే భాను

**నగరి, మేజర్‌న్యూస్:** శ్రీ కరియ మాణిక్య స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్, పట్టణంలోని పెరుమాల్ గుడి వీధిలో వెలసిన శ్రీ కరియ మాణిక్య స్వామి వారిని దర్శించుకుని, ఆలయం నందు నిర్వహించిన గోదాదేవి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇంట బోగి సంబరాలు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** మకర సంక్రాంతికి ముందు రోజు వచ్చే భోగి పండుగను చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబీకులతో కలసి ఘనంగా సోమవారం జరుపున్నారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని ఆయన ఇంటి వద్ద తన పిల్లలు, పెద్దలు బందువులు అందరితో కలిసి గుమ్మం ముందు భోగి మంటలు వేసి సందడి చేశారు. బోగి మంట వద్ద అందరితో కలిసి సరదాగా గడపారు. అనంతరం చెవిరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలసి శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించారు. అంతకు ముందు గంగిరెద్దులు, హరిదాసు, గొబ్బిళ్ల పాటలు పాడుతూ వచ్చిన మహిళలకు కానుకలు అందించి బోగి పండుగ విశిష్టతను పిల్లలకు వివరించారు. ప్రజలు అందరికీ బోగి పండుగ బోగ భాగ్యాలు అందించి అన్నింటా విజయం వరించాలని ఆకాంక్షిస్తూ బోగి పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** 2010–2011 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థుల కు ఈరోజు పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదిక అయింది. ఈ కార్యక్రమానికి అప్పటి ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన విద్యార్థులు పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ కబుర్లు చెప్పుకున్నారు. అప్పటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి దుశ్యాలువా పూలమాలతో సత్కరించి, వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి అప్పటి ఎంఈఓ మరియు ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రవి, శారద, ముని లక్ష్మి, అరుణ, రవీంద్ర, అరుణ మొదలగు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని యశ్వంత్ అధ్యక్షతన నిర్వహించి పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ సంతోషాలు పంచుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయ కొండ గంగమ్మ దేవస్థానానికి పుంగనూరుకు చెందిన బాలాజీ(39)తమ సొంతపనుల పై వెళ్ళి తిరిగి వస్తుండగా కొలింపల్లి వద్ద ఎదురుగా వస్తున్న వాహనానికి దారివ్వబోయి తన ద్విచక్రవాహనం అదుపుతప్పి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108 కు సమాచారం అందించి బాదితుని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించడమైనది.

## ఇట్లాంటి ఘటనలు మరి ఎన్ని చూడాలో

**కోట మేజర్‌న్యూస్:** మండలంలోని తిన్నెలపూడి గ్రామానికి వెళ్లే రహదారిలో ఈ ప్రమాదం నెలకొంది . కోట నుంచి గూడూరు కి వెళ్లే రహదారిలో తిన్నెలపూడి గ్రామానికి వెళ్లే దారిలో



ఉదయం సుమారు ఎనిమిది గంటలకు ఈ ప్రమాదం నెలకొంది ఈ ప్రమాదంలో ఎవ్వరికి గాయాలు లేవని అక్కడ ఉన్న స్థానిక ప్రజలు తెలిపారు ఈ కారుకు సంబంధించిన వాళ్ళు సూళ్లూరుపేట గ్రామానికి చెందిన వాళ్ళని తెలిపారు. ఈ ప్రమాదం రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ కు ఎటువంటి బోర్డు పెట్టకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా కారులో ఉన్నవాళ్లు తెలిపారు. ఈ ప్రమాదంలో అందరికీ చిన్న చిన్న స్వల్ప గాయాలని తెలిపారు. ఇట్లాంటి ఘటనలు చాలా జరుగుతున్న కానీ అక్కడ బోర్డు పెట్టకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## చొక్కామడుగులో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** మండలంలోని చొక్కా మడుగు క్రికెట్ ప్రీమియర్ లీగ్ సోమవారం ఉదయం ప్రారంభించి.. ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్ రూపేష్ మాట్లాడుతు.. మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్లు చిరంజీవి వెంకటేష్, మాట్లా డుతూ గ్రామీణ క్రీడాల్లో ఎక్కువ ప్రోత్సాహం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివాకర్, జబ, నవీన్ అరవింద్ ,బన్నీ సురేష్ పవన్ బాబి బాలాజీ ,ఉదయ్ ,అజిత్ ,జ్యోతి బాబు మునస్వామి, లక్ష్మీపతి, దివాకర్, నితీష్, మదన్ ,అర్జున్, కన్నాయెరం తదితరులు పాల్గొన్నారు.



# గడువులోపు త్రైమాసిక పన్నులు చెల్లించండి

**– సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణం చేసే యాత్రీకుల వద్ద అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు ఉంటాయి**
**: జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** రవాణా సేవలను ఆంధ్ర రాష్ట్ర పోర్టల్ ఈ ప్రగతి నుండి "వాహన్' పోర్టల్ లోకి మార్చిన తర్వాత చెల్లించవలసిన త్రైమాసిక పన్నులు పూర్తిస్థాయిలో నెల చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే చెల్లించాలని స్థానిక జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలియజేశారు. ఈ విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఉత్ప న్నమైనా రవాణా శాఖ కార్యాలయంలో ఆ రోజే సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో వివిధ ప్రదేశాల నుండి తిరుపతికి వచ్చే ప్రైవేట్ బస్సులపై తిరుపతి జిల్లాలోని రేణిగుంట రోడ్డు ఆంజనేయపురం, నాయుడుపేట, గూడూరులలో వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. తనిఖీలలో ముఖ్యంగా అధిక చార్జీలు వసూలు చేస్తున్న బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది . ఇప్పటివరకు జిల్లాలో తనిఖీల్లో ప్రయాణికులనుంచి అధిక చార్జీ వసూలు చేస్తున్న 25 బస్సులను గుర్తించామన్నారు. వీటిపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేసి 3 లక్షల రూపాయల జరిమానా విధించారు. ముఖ్యంగా ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్న కాంట్రాక్ట్ క్యారేజ్ ట్రావెల్ బస్సులపై ప్రత్యేక నిఘా ఉంచి గుర్తించేందుకు అధికార యంత్రాంగంతో ప్రతిరోజు రెండు బృందాలతో నాలుగు టీములను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తనిఖీలు ఈనెల 19 తారీకు వరకు జరుగుతాయి. ఈ తనిఖీల్లో భాగంగా అధిక చార్జీల వసూలుకు సంబంధిత కేసులే కాకుండా, సరుకు రవాణాపై 8 కేసులు, ప్రయాణికుల జాబితా ప్రదర్శించకపోవడం వంటి కారణాలతో కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో మోటార్ వాహనాల తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, అతి కనాజ్, మోహన్ కుమార్ ఆంజనేయ ప్రసాద్, స్వర్ణలత పాల్గొన్నారు.





## మాజీమంత్రి రోజా నివాసంలో సంక్రాంతి సంబరాలు

**నగరి, మేజర్ న్యూస్:** నగరిలో మాజీ మంత్రి రోజా ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి భోగి పండుగ సంబరాలు జరుపుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి రోజా భోగి వేడుకల్లో పాల్గొనీ భోగి పాటలు పాడుతూ, డ్యాన్సు చేస్తూ కుటుంబ సభ్యులతో సరదాగా సందడి చేశారు. రాష్ట్ర ప్రజలుకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు పండుగలు సమయంలో కుటుంబ సభ్యులు తో పంచుకుంటే మరింత ఆనందం గా ఉంటుంది, ఆయుష్షు కూడా పెరుగుతుంది బంధువుల తో ప్రేమలు ఆప్యాయతలు పంచుకుంటే బంధాలు,బంధుత్వాలు మరింత బలపడతాయి బుక్స్ లో చదువుకుని జ్ఞానం సంపాదించడం



కంటే ప్రత్యక్షంగా సమాజంలో చూసి నేర్చుకోవడం సులువు పల్లె వాతావరణం పండుగలు జరుపుకోవాలి గత ఐదేళ్లలో సంక్రాంతి పండగ వాతావరణం అంటే కలకళలాడేవి, వ్యాపారాలు బావుండేవి సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలేశారు చంద్రబాబు ఈరోజు రాష్ట్ర ప్రజలు అందరు జగనన్న సీఎం గా ఉంటే బావుండేది అనుకుంటున్నారు. సంక్రాంతి అంటేనే రైతులు పండగ, ఈరోజు రైతులు ఇబ్బంది పడుతున్నారు రైతు పంటలకు భీమా లేదు, సరైన ధర లేదు విద్యుత్ చార్జీలు పెంచి భారంగా మారాయి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి భారంగా మారాయి చంద్రబాబు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు డిప్యూటి సిఎం క్షమాపణలు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు హిందుత్వ పార్టీలో ఉంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఎందుకు నోరు మెదపడం లేదు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు కూటమి ప్రభుత్వం నేతలకు అదేవుడే గట్టిగా దెబ్బ కొడతారు. వైకుంఠ ఏకాదశికి మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి బాధిత కుంటుంబలకు ఎక్స్ గ్రేషియ ఇవ్వాలి. టిటిడి నుంచి ఎక్స్ గ్రేషియా ఇవ్వడం ఏంటి, దానికి మీరు చెప్పడం ఏంటి..? చంద్రబాబు నాయుడు ఫ్రాడ్ రాజకీయాలు చేస్తున్నారు.

## విద్యుత్ బిల్లులను భోగి మంటలో దగ్ధం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేటలో సిపిఎం పార్టీ కార్యకర్తలు, మరమగ్గ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం పెంచినటువంటి విద్యుత్ చార్జీలను వ్యతిరేకిస్తూ విద్యుత్ బిల్లులను భోగిమంటలో కాల్చి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మరమగ్గ కార్మికుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు. పెరుమాల్ మాట్లాడుతూ ఎన్నికలు ముందు నాటి ప్రతిపక్ష నేత,నేటి ముఖ్యమంత్రి. నారా. చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జీలను పెంచభోమని మాటిచ్చి తీరా గెలిచి ముఖ్యమంత్రి అయ్యాక మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా ఇంధన సర్దుబాటు చార్జీలు(ఫ్యూయల్ అడ్జస్ట్మెంట్ చార్జెస్), ట్రూ అప్ చార్జీలంటూ పేర్లు మార్చి విద్యుత్ ఛార్జీలను పెంచి పేద , బడుగు, బలహీన, కార్మిక వర్గాలు నుంచి ముక్కు పిండి వసూలు చేయడం దారుణమని, ప్రభుత్వం ఇకనైనా తమ వైఖరిని మార్చుకోకపోతే రాబోయే కాలంలో గుణపాఠం తప్పదని సీపీఎం పార్టీగా హెచ్చరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగదీష్, షణ్ముగం, కాలతి, అయ్యప్పన్, ధనపాల్ తదితరులు పాల్గొన్నారు.



## గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానంలో పారాయణం

ఏర్పేడు, మేజర్‌న్యూస్ : భోగి పండుగ సందర్భంగా శ్రీపరుశురామేశ్వర స్వామి దేవస్థానంలో కంచి కామకోట పీతాధిపతి తొండవాడ కాలేజీ చంద్రగిరి 108 మంది అధ్యాపకులు స్టూడెంట్స్ అందరూ విచ్చేసి శ్రీ పరుశురామేశ్వర స్వామి దేవస్థానంలో సౌందర్య లహరి, పారాయణం చేశారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరి నాయుడు, పూజార్లు, కార్యనిర్వాహణాధికారి, గ్రామ పెద్దలు వారికి స్వామి తీర్థ ప్రసాదాలు ఇచ్చి సత్కరించినారు.



## "ప్రజా కళా వేదిక" ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానం



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో "ప్రజా కళావేదిక" అధ్యక్షుడు ఆరవ జయపాల్ ఆధ్వర్యంలో జాతీయ అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఇందులో మదర్ థెరిస్సా జాతీయ అవార్డుకు ఎస్వి మెడికల్ కాలేజీ సర్జరీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రోజారమణి,సిరివెన్నెల జాతీయ పురస్కారానికి ప్రముఖ కవి ఉత్తమ ఉపాధ్యాయుడు, అలాగే శిశిరం సినిమాకు పాట రాసిన సురేంద్ర రోడ్డకు ప్రధానం చేశారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారానికి టీచర్,సామాజిక కార్యకర్త,రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షుడు గుర్తి వెంకటస్వామి నాయుడుకి అవార్డు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుత్త హరి సర్వోత్తమ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణుడు కృష్ణాచారికి శ్రద్ధాంజలి 13సీటీఆర్28

**- దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పీర్ల చావిడి వీధిలో వివిధ ఆలయాలకు ధ్వజస్తంభం, శిఖర కలశయాలు తయారుచేసే విశ్వబ్రాహ్మణుడు కీ:శే: ఏ కృష్ణ ఆచారి అనారోగ్యముతో మరణించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసారు.

## రెండవ ఘాట్ రోడ్డులో ప్రమాదం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల రెండవ ఘాట్ రోడ్డులో ప్రమాదం. ఒత్తిడికి గురి అయ్యి ఒకపక్కకు జారిన స్కిడ్ అయినా బస్ టైర్లు,రోడ్డుకు అడ్డంగా ఇరుకున్న బస్సు.బస్సులో ప్రయాణిస్తున్న 9 మందికి గాయాలు. క్షతగాత్రులను తిరుమలలోని అశ్విని ఆసుపత్రికి తరలించారు. ట్రోవింగ్ వెహికల్ ద్వారా బస్సును తిరుమలకు తరలించిన పోలీసులు.

## 14వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన హైకోర్టు న్యాయవాది



**పలమనేరు, మేజర్ న్యూస్:** బలిజ అభ్యుదయ సేవా సంఘం 20 25 సంవత్సరం క్యాలెండర్ తో పాటు 14వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ప్రముఖ హైకోర్టు లాయర్ గంగయ్య నాయుడు చేతుల మీదుగా స్థానిక బలిజ అభ్యుదయ సేవా సంఘం నాయకులతో కలసి ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఇదివరకే ఆయన బలిజ అభ్యుదయ సేవా సంఘం మునకు కళ్యాణ మండపం నిర్మాణం కోసం స్థల దాత అయినా హైకోర్టు లాయర్ గంగయ్య నాయుడును బాస్ సంఘం నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గౌరవాధ్యక్షులు సుధాకర్, బాస్ అధ్యక్షులు, రూపేష్, లాయర్ లక్ష్మీపతి, మాజీ అధ్యక్షులు పి జె సి బాబు, సుబ్బ నాగయ్య, ముని రాజా, చెంచు రెడ్డి, గాజుల చంద్ర, దైవప్రసాద్, గణేష్, సుదర్శన్ బాలాజీ, పూల చైతన్య మోహన్, కోటి,పుష్పాల వెంకటేశ్వర్లు, డాక్టర్ జనార్ధన్, మంజునాథ్, హేమంత్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు ఎంపీపీ సంక్రాంతి శుభాకాంక్షలు



**ఓజిలి, మేజర్ న్యూస్:** మండల ప్రజలకు, వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ఓజిలి మండలం ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి సంక్రాంతి, కనుమ, శుభాకాంక్షలు తెలియజేశారు. "రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, భోగిమంటలు, పిండివంటల సమ్మేళనమే సంక్రాంతి పండుగ వేడుకలను కుటుంబంతో కలిసి సంతోషంగా గడుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి పండుగవేళ పల్లెలు పిల్లాపాపలతో కళకళలాడుతుంటే సంతోషంగా జీవించాలన్నారు. పల్లె సౌభాగ్యం. ఆనందాలు, సిరి సంపదలతో పల్లెలు శుభిక్షంగా శోభిల్లాలని, ఓజిలి మండల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ప్రజలందరిలో సంక్రాంతి కొత్త వెలుగులు, ఆనందం నింపాలని ఆకాంక్షించారుఓజిలి ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి పేర్కొన్నారు.

## టిడిపి టి ఎన్ టీవీ సి ఉపాధ్యక్షుడు మృతి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టీఎన్టియుసి ఉపాధ్యక్షుడు పోటుగారి గంగయ్య సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. గంగయ్య వెదురుకుప్పం మండలం బండమీద ఇండ్లు గ్రామానికి చెందినవారు. ఆకస్మికంగా మృతి చెందిన గంగయ్య మృతదేహానికి పలువురు నివాళులర్పించారు.

## ఘనంగా ముగిసిన మిస్టర్ ఇండియా బాడీ బిల్డర్ పోటీలు



**తిరుపతి(ప్రెస్‌క్లబ్), మేజర్‌న్యూస్:** మధ్యప్రదేశ్ రాష్ట్రం,ఇండోర్ పట్టణంలోని లేక్ వ్యూ గార్డెన్స్ నందు జరుగుతున్న మిస్టర్ ఇండియా జూనియర్ నేషనల్ బాడీ బిల్డింగ్, మెన్ ఫిజిక్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ పోటీలకు అనూహ్య స్పందన రావడంతో,అన్ని రాష్ట్రాల నుండి వందల సంఖ్యలో క్రీడాకారులు పోటాపోటీగా పాల్గొ న్నారు. ఈ పోటీలలో మిస్టర్ ఇండియా 2025గా మధ్యప్రదేశ్ కు చెందిన మహేష్ శర్మ టైటిల్ గెలుచుకున్నారు. మహిళల విభాగంలో అదే రాష్ట్రానికి చెందిన పింకీ మిస్ ఉమెన్‌గా గెలుపొందారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి జిల్లాకు చెందిన టి.వెంకటేష్ 65 కేజీల విభాగంలో సిల్వర్,65 కేజీల విభాగంలో లీలాసాగర్ సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. ఇదే 65 కేజీల విభాగంలో టి.ఆదినారాయణ ఐదవ స్థానంలో నిలిచారు. ఫిబ్రవరి 20 నుంచి 25 వరకు మస్కట్ దేశంలో అక్కడి ప్రభుత్వం నిర్వహించే ఏషియన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ 2025 లో వీరు పాల్గొననున్నారని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ వివరించారు. అలాగే కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ నందు సీనియర్ మిస్టర్ ఇండియా 2025 ఛాంపియన్షిప్ జరగనున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు ఎలమంచిలి ప్రవీణ్‌తో పాటు, చైర్మన్ మోహన్ సింగ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి జీవీ.బాబు, దేవేంద్ర సింగ్ సోలంకి, రితీష్ వీరినాథ్, ఇంటర్నేషనల్ జడ్జి షకీల్ (మస్కట్) ఎన్వి. శివప్రసాద్, ఏ.భాస్కర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధార్థ జూనియర్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీసిద్ధార్థ జూనియర్ కాలేజ్ 1999.2000 సంవత్సరం10 వతరగతి విద్యార్థులు శ్రీకాళహస్తి పట్టణం హాట్ స్పాట్ పంక్షన్ హాల్ లో సోమవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు



25 సంవత్సరములు తరువాత ఒకరి కొకరు కలుసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పూర్వ విద్యార్థులతో కలిసి జ్ఞాపికలను అందజేసి. శాలువలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు. ఉపాధ్యాయులు జయకుమార్, లేఖనాథం, కుమార్, రాజ మాట్లాడుతూ ఈ గురువులు తల్లిదండ్రులను గౌరవించాలని వృద్ధాశ్రమంలో వారిని చేర్పించకూడదని, చివరి కాలంలో తల్లిదండ్రులను ప్రేమగా చూడాలని వారు సూచించారు. 25 సంవత్సరములు తర్వాత పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన ఏర్పాటు చేసుకొని గెట్ టు గెదర్ ని విజయవంతం చేయడం మామూలు విషయం కాదని గురువులు కితాబిచ్చారు. కొంతమంది పూర్వ విద్యార్థులు కలిసి ఈ కార్యక్రమాన్ని భుజానికి వేసుకొని ఇంత ఖర్చు పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేయడం. ఎక్కడెక్కడో ఉన్న మా టీచర్లను ఒకే వేదిక పైకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పనబాక హైమ, దివ్య, జయకృష్ణ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## కమ్మపల్లిలో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని కమ్మపల్లి లోని సంక్రాంతి పండగలలోని మొదటి రోజైన భోగి పండుగ పురస్కరించుకుని ఉదయం భోగి వేసిన అనంతరం మన సంప్రదాయాలను ఉట్టిపడేలా గంగిరెద్దు, హరిదాసు, చెక్కభజనలు గ్రామస్తులు కలిసి చేసుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి చిన బాబు మాట్లాడుతూ మన సంప్రదాయాలను మరుగున పడకూడదని ఉద్దేశంతో గ్రామ ఆడపడుచులను సంక్రాంతికి ఆహ్వానించి చిన్న పెద్ద తేడా లేకుండా అందరం కలిసి ప్రతి ఏడాది జరుపుకుంటామన్నారు. నాలుగు రోజులు కూడా గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం చివరి రోజున అందరూ ఒకచోట కలిసి సహపంక్తి భోజనాలు చేయడం జరుగుతుందన్నారు. అదే అలాగే తక్కువ ఖర్చుతో నాణ్యమైన వంటలు తయారు చేసే పోటీలను మగవారికి కేటాయించడం మా ప్రత్యేకత అని చెప్పారు. సంక్రాంతి పండుగ రోజున మా ఊరి ఆడపడుచులు ఎక్కడ ఉన్నా స్వగ్రామానికి చేరుకోవడం ఒక ఆనవాయితుగా నియమించుకొని గత 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నీలకంఠ చౌదరి మాట్లాడుతూ మాకు సంక్రాంతి పండగ వచ్చిందంటే సంప్రదాయాలను జరుపుకోవడం ఒక ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం మా యొక్క గ్రామానికి ఉన్న ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మపల్లి గ్రామస్తులు, మహిళలు, యువత, ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేలకు ఒరిగిన వరిపైరు.. రైతు కంట కన్నీరు

**- అకాల వర్షాలకు చేతికందిన పంట నేలపాలు**



**తడ, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను ఎంతో సంతోషం జరుపుకుంటున్న రైతులకు అకాల వర్షం తీరని నష్టం చేకూర్చింది చేతికి అంది వచ్చినపంట నేల పాలయ్యింది రైతుకు దుఃఖాన్ని చేకూర్చింది పది రోజుల్లో కోయవలసిన పంట ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి తడ మండలం పరిధిలోని మాంబట్టు,వెండ్లూరుపాడు గ్రామంలో వరి పంట నేలకు ఒరిగింది తడ మండలంలో అధిక విస్తీర్ణంలో,రబీ సీజన్లో వరి పంట సాగు చేస్తారు ప్రతీ సీజన్లో అతివృష్టి అనావృష్టితో వరి రైతులు నష్టపోతున్నారు గత ఖరీఫ్ సీజన్లో కోతదశలో కురిసిన వర్షాలకు పంట నేలకు ఒరిగింది అందువల్ల రైతుకు ధాన్యం ధర తగ్గడంతోపాటు దిగుబడులు కూడా తగ్గాయి అదేవిధంగా పంట కోత యంత్రాలు సమయం అధికం కావడంతో రైతు అన్ని విధాలుగా నష్టపోయారు పంట నష్టాన్ని వేండ్లూరుపాడు గ్రామ రైతులు కామిరెడ్డి మురళి రెడ్డి ద్వారా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా 60 మంది రైతులకు 13 లక్షల రూపాయలు నష్టపరిహారం వందే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం రబీ సీజన్ వరి నాట్లు మొదలైనప్పటి నుండి అల్పపీడన ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వరదలకు మండలంలో వరి పంట అధిక విస్తీర్ణంలో నీట మునిగింది. ఇప్పటికే పంటకు పెట్టుబడి అధికమై సతమతమవుతున్న రైతులకు మరలా అకాల వర్షం తీరని నష్టాన్ని చేకూర్చింది సంక్రాంతికి చేతికి అందవలసిన పంట నేలపాలయ్యింది దిక్కుతోచని స్థితిలో రైతు ఉన్నాడు. అధికారులు స్పందించి పంట నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వానికి అందజేయాలని రైతులను ఆదుకోవాలని రైతులు ప్రాధేయపడుతున్నారు.







# నారావారిపల్లెలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం ముఖ్య మంత్రి సొంత గ్రామమైన నారా వారిపల్లిలో సోమవారంఉదయం సంక్రాతి సంబరాలు సందర్భం గా విద్యార్థినీ విద్యార్థులకు బెలూన్ బ్లాస్టింగ్, మ్యూజికల్



చైర్స్ తదితర ఆటల పోటీలు, విద్యార్థినులకు బెలూన్ బ్లాస్టింగ్, గన్ని బ్యాగ్ రేస్ లెమన్ అండ్ స్పూన్ మ్యూజికల్ చైర్, పొటాటో గ్యాదరింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల కార్యక్రమంలో ముఖ్యమంత్రి మనవడు నారా దేవాన్ష్ పిల్లలతో కలిసి అందరిని ఉత్తేజపరుస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే గ్రామ మహిళలు సంప్రదాయకరమైన పాటలను పాడారు. ఈ పోటీలను ఆహ్లాదకర మైన వాతావరణంలో తిలకించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వారి కుటుంబసభ్యులు అనంతరం క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. తరువాత పిల్లలతో కలసి ముఖ్యమంత్రి గ్రూప్ ఫొటోలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి, పలమనేరు, నగరి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, అమర్నాథరెడ్డి, గాలిభాను ప్రకాష్ పాల్గొన్నారు.











